క్లుప్తంగా

గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళాలు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు శుక్రవారం విరాళాలు ప్రకటించారు. గ్రామానికి చెందిన జీఎంకే ట్రస్ట్ చైర్మన్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి రూ.4 లక్షలు, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య రూ. లక్ష, బొందికాళ్ల గంగయ్య కుటుంబ సభ్యుడు రూ.3 లక్షల వంతున విరాళాలు ప్రకటించారు. త్వరలో ఆలయ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జెడ్పీటీసీ పరామర్శ

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరుకు చెందిన వంగవొరుగు హరిబాబు తండ్రి వెంకటకృష్ణారెడ్డి అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, నాయకులు పాలపాటి నాగార్జునరెడ్డి, పార్లపల్లి రవికుమార్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెంకటకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ



పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మైక్‌సెట్ అందజేస్తున్న దాతలు

మర్రిపాడు: మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి, ప్రస్తుతం కొమరిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీ చలపతి శుక్రవారం మైక్‌సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కలిశెట్టి రాజేంద్ర మాట్లాడుతూ పాఠశాలలో చదివి, ఉన్నత స్థానంలో రాణించినప్పటికీ తన తండ్రి వెంకటస్వామి జ్ఞాపకార్థంగా వారి తల్లి రామలక్ష్మమ్మ చేతుల మీదుగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు కర్రావుల రమణయ్య, మురళీమోహన్, అశోక్, మాధవరావు, సురేంద్ర, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికకు ఆర్థిక సహాయం



సుహానాకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

సాక్షి ఎఫెక్ట్..

చేజర్ల: రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పాడేరుకు చెందిన షేక్ సుహానాకు చేజర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శుక్రవారం రూ.78,615 ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల సాక్షిలో 'ఆరో తరగతి విద్యార్థికి పెద్ద కష్టం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. సుహానా చేజర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆరో తరగతి చదువుతోంది. పాఠశాల హెచ్‌ఎం హైమావతితో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. దాతలు ఈ నంబర్‌కు 79958 10085 ఫోన్ చేసి సుహానాను ఆదుకోవాలని ఆమె తెలిపారు.

బీజేపీ, పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు: తూర్పురాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, కె బ్రహ్మానందం ఘన విజయంతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఆత్మకూరులో ముమ్మరంగా ప్రచారం శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కె.ఆంజనేయరెడ్డి, కె సుధాకర్‌రెడ్డి, గుండాల రామకృష్ణారెడ్డి, సీహెచ్ భరత్, కె సుధాకర్, సుమంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఆధ్వర్యంలో..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న పీడీఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని సీపీఎం నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ రాజు, షేక్ సందానీ, ఎల్‌కే ప్రసాద్,యస్దానీ, తదితరులు పాల్గొన్నారు.

380 పశువులకు గాలికుంటు టీకాలు

వరికుంటపాడు: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మండలంలోని గొల్లపల్లి, నార్తుకొండాయపాళెం గ్రామాల్లో శుక్రవారం పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి ఎస్‌పీ రాఘవేంద్రశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల చివరి వరకు కొనసాగుతుందన్నారు. శుక్రవారం 380 గేదెలకు ఈ టీకాలు వేసినట్లు చెప్పారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



బిట్రగుంట: బోగోలులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బిట్రగుంట: బోగోలు, విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల మాజీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ కరప్రతాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేర్నాటిని భారీ మెజార్టీతో గెలిపించాలి

అల్లూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా అల్లూరు నగర పంచాయతీలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టభద్రులను కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత నీలం సాయికుమార్ మాట్లాడుతూ పట్టభద్రులందరూ కలిసి భారీ మెజార్టీతో తమ పార్టీ మద్దతు అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడా కృష్ణారెడ్డి, షేక్ ఉస్మాన్ షరీఫ్, నిమ్మల భాస్కర్, బత్తల సుధాకర్, దాసరి పోలయ్య, పరిశినేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులను గెలిపిద్దాం

ఆత్మకూరు: తూర్పురాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఘన విజయం అందించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. 9, 10, 21, 4వ వార్డుల పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, చైర్‌పర్సన్ జి వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, పి.పెంచలయ్య, రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, మహబూబ్ బాషా, నాయకులు సయ్యద్ జమీర్, వినయ్‌కుమార్‌రెడ్డి, రహీం, కిషోర్, వెంకటరమణ, కొండా చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఆత్మకూరురూరల్: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. పట్టణంలోని తహసీల్దారు, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు ఆర్టీసీ డిపోలో వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టభద్రులు, అధికారులను శుక్రవారం కలిసి తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్, సర్దార్, పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నలిశెట్టి శ్రీనివాసులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

సోమశిల: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రులు ఎమ్మెల్సీల వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలంటూ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని రేవూరు, మినగల్లు, కొత్తపల్లి, ఆమనిచిరువెళ్ల, వెంగంపల్లి, పాతదేవరాయపల్లి, అనంతసాగరం, కామిరెడ్డిపాడు, చిలకలమర్రి, సోమశిల, ఉప్పలపాడు, మంచాలపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, పాణెం శ్రీనివాసులు, జేసీఎస్ కో–ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బిజివేముల ఓబులరెడ్డి, పాలపాటి నాగార్జునరెడ్డి, పార్లపల్లి రవికుమార్‌రెడ్డి, బొర్రా శోభ, కారుదుంపల లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

మొదటి ప్రాధాన్యతా ఓటు వేయండి

మర్రిపాడు: మర్రిపాడు మండలంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జేసీఎస్ కో–ఆర్డినేటర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని నందవరం మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బ్యాలెట్ నమూనాను అందజేసి ఓటు వేసే విధానాన్ని వివరించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా..

అనుమసముద్రంపేట: పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ఏఎస్‌పేట మండల జేసీఎస్ కో–ఆర్డినేటర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని రాజవోలు, చౌటభీమవరం గ్రామ పంచాయతీల్లో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు రియాజ్ అహ్మద్, రాజవోలు గ్రామ సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య, ఉప సర్పంచ్ కోటకొంట శ్రీనివాసులు, వినోద్ రెడ్డి మాలేపాటి తిరుమలనాయుడు, మాలేపాటి కృష్ణయ్యనాయుడు, మధు, వేలమూరి హరికృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ప్రచారం

చేజర్ల: వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల మురళీకృష్ణయాదవ్ అన్నారు. శుక్రవారం చేజర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాలకు బీసీ విద్యావంతులు బీసీ ఎంప్లాయిస్ అందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అంకయ్య, ముదిరాజ్, ప్రవీణ్, మైనార్టీ నాయకుడు పటాన్ నాయబ్, రసూల్ పాల్గొన్నారు.

పేర్నాటికి మద్దతుగా ప్రచారం

ఉదయగిరి: ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీచేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనరు అక్కి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసులు, సంజీవరాజు, వినయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

సీతారామపురం: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. శుక్రవారం మండలంలోని బసినేనిపల్లి, బాలాయపల్లి, అయ్యవారిపల్లి, సీతారామపురం బిట్–2 సచివాలయాలలో సిబ్బందికి బ్యాలెట్ పేపర్లు అందించి పేర్నాటి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనరు బాలినేని మాబయ్య, తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల విస్తృత ప్రచారం

వింజమూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి ఓటేయాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం వింజమూరులో ప్రచారం నిర్వహించారు. నడిమూరు, కొత్తూరు ప్రాంతాల్లో పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహన్‌రెడ్డి, మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జూవల్లి రాజారావు, నాయకులు కొండపల్లి రమేష్, మద్దూరు బాలకృష్ణారెడ్డి, విజయకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్లు ఇర్మియా, గంగిరెడ్డి, శివారెడ్డి, అంకినపల్లి నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులున్నారు.



ఆత్మకూరు: పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



వింజమూరు: ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉదయగిరి: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పేర్నాటిని ఆశీర్వదించండి

కొండాపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కర్తం శ్రీనివాసులరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని కొమ్మి పంచాయతీలో పేర్నాటికి మద్దతుగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, చిమ్మిలి రవీంద్ర పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించండి

కలిగిరి: మండలంలోని కలిగిరి, భట్టువారిపాళెం పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాలూరు కొండారెడ్డి, మూలి రాధాకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. నాగసముద్రం పంచాయతీలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు అక్కెం హజరత్‌రెడ్డి ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు.



కొండాపురం: ఓటర్లను అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరు రూరల్: తహసీల్దారుకు నమూనా బ్యాలెట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోమశిల: రేవూరులో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ నేతలు



అల్లూరు: కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

నర్రవాడ ఆలయంలో వేలం పాటలు

దుత్తలూరు: మండలంలోని నర్రవాడ వెంగమాంబ పేరంటాలు దేవస్థానానికి వివిధ హక్కులకు శుక్రవారం దేవదాయశాఖ అధికారులు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కును తిమ్మారెడ్డిపల్లి చెందిన సూర్యనారాయణ రూ.6.41 లక్షలకు, ఎండుకొబ్బరి అమ్ముకునే హక్కును వడ్డిపాళెంకు చెందిన నాగభూషణం రూ.3.50 లక్షలకు, గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకునే హక్కును నర్రవాడకు చెందిన శివలీల రూ.83 వేలకు, పాదరక్షలు భద్రపరచుకునే హక్కును నర్రవాడకు చెందిన రవి రూ.10 వేలకు పాడి దక్కించుకున్నారు. ప్రధాన వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ వెంకటేశ్వర్లు, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కుమార్, ఈఓ ఉషశ్రీ, వ్యవస్థాపక ధర్మకర్త తుమ్మల వెంకటసురేష్‌బాబు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉదయగిరి: ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టణంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, సీఐ గిరిబాబు, ఎస్సై ప్రభాకర్, ఎంఈఓ మస్తాన్‌వలి తనిఖీ చేశారు. 68, 135, 136, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి గాలి, వెలుతురు బాగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామన్నారు. పోలింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కలీం, వీఆర్వో వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌టీ వినియోగదారులకు సంతృప్తికర సేవలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని 697 హెచ్‌టీ విద్యుత్ సర్వీసులు కలిగిన వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందిస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు ఆదేశాల మేరకు నగరంలోని విద్యుత్‌భవన్‌లో హెచ్‌టీ విద్యుత్ వినియోగదారులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. నాయుడుపేటకు చెందిన ఎన్‌ఎల్‌ఆర్ గ్రీన్‌టెక్ సంస్థ ప్రతినిధులు పీరియడికల్ టెస్టింగ్‌పై ఉన్న సందేహాలను ఎస్‌ఈను అడిగి తెలుసుకున్నారు. సోలార్ బిల్లింగ్‌కు సంబంధించిన ఇన్‌పుట్, అవుట్‌పుట్ రీడింగ్‌లో వచ్చే సమస్యలను ఎస్‌ఈ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెచ్‌టీ వినియోగదారులు సమస్యలను తనకు నేరుగా గానీ లేదా వాట్సాప్ ద్వారా గానీ తెలియజేస్తే సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మహిళల హక్కులకు భంగం కలిగించరాదు

• రాజేష్, సీనియర్ సివిల్ జడ్జి



మహిళా వారోత్సవాల్లో మాట్లాడుతున్న జడ్జి రాజేష్

ఆత్మకూరు: రాజ్యాంగం మహిళలకు పలు హక్కులను కల్పించిందని వాటికి ఎవరు భంగం కలిగించినా శిక్షలు తప్పవని వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆత్మకూరు కోర్టు సీనియర్ సివిల్ బి.రాజేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో శుక్రవారం నిర్వహించారు. జడ్జి రాజేష్ మాట్లాడుతూ హక్కులు గురించి మహిళలు తెలుసుకొని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. కుటుంబాలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దే మహిళలు రాజకీయాల్లోనూ రాణించి తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, న్యాయసేవా సంఘం న్యాయవాదులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ బాధ్యతగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్



డాక్టర్‌కు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేస్తున్న తహసీల్దార్

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఈ నెల 14న జరిగే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ, అంగన్‌వాడీ, ఆరోగ్య వైద్యసిబ్బంది బాధ్యతగా నిర్వహించి నిర్దేశించిన లక్ష్యాన్ని నూరు శాతం సాధించాలని ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, మండల వైద్యాధికారిణి శివకల్పన సూచించారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద పాత భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏడాది నుంచి 19 ఏళ్లలోపు వారందరికీ సూచించిన విధంగా సిబ్బంది ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించాలన్నారు. వ్యక్తిగత, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఎంఈఓ మస్తాన్‌వలి, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో డీవార్మింగ్

వరికుంటపాడు: ఈ నెల 14న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని ఆశ, ఆరోగ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని మండల వైద్యాధికారిణి కరిష్మా, సీహెచ్‌ఓ రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ఆరోగ్య కార్యకర్తలకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామన్నారు. ఆ రోజు భోజనం అనంతరం విద్యార్థులకు ఈ మాత్రలను మింగించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

అనుమసముద్రంపేట: ఈ నెల 14న నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా పని చేయాలని తహసీల్దార్ సుభద్ర కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ, ఎంఈఓ, పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. పిల్లలు అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాత్రలను తహసీల్దారు డాక్టర్ సురేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి, డాక్టర్ సురేష్, ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసుల నమోదు

ఆత్మకూరు: మండలంలోని నువ్వూరుపాడులో పలు మార్లుగా ఘర్షణ పడుతున్న నరసింహులు, మధుతో పాటు వారి మద్దతుదారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.శివశంకర్‌రావు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన నరసింహులు, మధుకు కొన్ని నెలలుగా ఘర్షణలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం ఇరువర్గాలు తీవ్ర ఘర్షణ పడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఇంటర్ ప్రశ్నపత్రాలు భద్రం



ఆత్మకూరు పోలీసుస్టేషన్ చేరిన ప్రశ్నపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూరు: ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన ప్రశ్నపత్రాలు శుక్రవారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో కస్టోడియన్ లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఈ పశ్నపత్రాలను ఎస్సై ఎం.శివశంకర్‌రావు ఆధ్వర్యంలో భద్రపరిచారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వాసుబాబు మాట్లాడుతూ తొలివిడతగా మొదటి సెట్ ప్రశ్న పత్రాలు ఆత్మకూరులోని నాలుగు కేంద్రాలకు సంబంధించి చేరాయన్నారు. మరో రెండు సెట్ల ప్రశ్న పత్రాలు శని, ఆదివారాల్లో చేరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డీఓలు, అధ్యాపకులు రాజేశ్వరి, పెంచలయ్య, కమలహాసన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

ఉదయగిరి: ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల బండిల్స్ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. నెల్లూరు నుంచి ప్రత్యేక వాహనంలో బందోబస్తు మధ్య వచ్చిన సెట్–3 ప్రశ్నపత్రాల బండిల్స్ సరి చూసుకుని స్థానిక పరీక్ష కేంద్ర చీఫ్, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎం.కిరణ్, నరసింహారావు స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు.

సెల్ టవర్ బ్యాటరీల చోరీ

కావలి: మండలంలోని గౌరవరం వద్ద ఉన్న ఎయిర్‌టెల్ సెల్ టవర్‌కు సంబంధించిన 20 బ్యాటరీలు చోరీకి గురైనట్లుగా కావలి రూరల్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు అందింది. వీటి విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని సెల్ టవర్ పెట్రోలింగ్ గార్డ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతే గ్రావెల్ మాఫియా డాన్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కావలి: టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేత బీద రవిచంద్ర సారథ్యంలో కావలి ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు గ్రావెల్ మాఫియా డాన్‌గా ఎదిగారని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్తు చేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, పందింటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడారు. బీద, మాలేపాటి టిప్పర్లు, జేసీబీలతో గ్రావెల్‌తో పెద్ద ఎత్తున వ్యాపారం చేశారన్నారు. అయితే పచ్చకామెర్ల పచ్చపార్టీకి మిగతా వారు తమలాగా ఉంటారనే భావనతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై టీడీపీ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొండబిట్రగుంట స్వామి బ్రహ్మోత్సవాలను ఎమ్మెల్యే చాలా అద్భుతంగా నిర్వహించారన్నారు. దాన్ని కూడా రాజకీయం చేసి విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. కావలిలో అసలు ఉనికే లేని టీడీపీ నాయకులు కేవలం ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టి లబ్ధి పొందాలని ఆశ పడుతున్నారని చెప్పారు. నిజాలన్నీ ప్రజలకు తెలుసని, సరైన సమయంలో ప్రజలే టీడీపీ నాయకులకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కుందుర్తి కామయ్య, మండి కృష్ణారావు, కనపర్తి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక పంట కోత



పంటను తూకం వేస్తున్న అధికారులు

కావలి: దగదర్తి మండలం తడకలూరులో 'క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్‌మెంట్' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంతో వరిసాగు చేసి ధాన్యాన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇచ్చే రైతు వీరబోయిన సురేష్ రైతు పొలంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. వరికోతకు ముందు, వరికోత ముగిసిన తర్వాత పంటను జాగ్రత్త చేసేందుకు తీసుకోవాల్సిన సూచనలు ప్రయోగాత్మకంగా అధికారులు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్‌మెంట్ ప్రోగ్రాం జిల్లా అధికారి డి.మాలకొండయ్య, ఇతర అధికారులు ఉమామహేశ్వరి, సిబ్బంది పుల్లయ్య, వేణు, సుజాతమ్మ, చెంచయ్య, రజిత, స్రవంతి, దొరసానమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉదయగిరి: ఉదయగిరిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌చార్జి ఏఈ ఖుద్దూస్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అల్లూరు: గోగులపల్లి రహదారిలోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతుల పనుల కారణంగా మండలం మొత్తం శనివారం ఉదయం 9 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని ట్రాన్స్‌కో ఏఈ షేక్ మస్తాన్‌షరీఫ్ శుక్రవారం తెలిపారు.

దుత్తలూరు: దుత్తలూరు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని లైన్‌మెన్ శింగవరపు విజయ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి, దుత్తలూరు 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు చేస్తున్న క్రమంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ బి.నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సేవలకు అంతరాయం కలుగుతుందని ఏఈ వంగల్లు వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు.